

నిర్మల్అర్బన్ : సభకు వెళ్లే వారికి అల్పాహారం అందిస్తున్న నాయకులు



నర్సాపూర్(జీ) : కేసీఆర్ బహిరంగ సభకు తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

# సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- ప్రతి గ్రామం నుంచి కదిలిన జనం
- బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

నిర్మల్ అర్బన్, నవంబర్ 2 : నిర్మల్ జిల్లా కేంద్రం లోని క్రషర్ రోడ్డులో గురువారం నిర్వహించిన బీఆర్ ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభకు నిర్మల్‌లో అన్ని వార్డుల కు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు కార్య కర్తలు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. సీఎం కేసీఆర్, ఎమెల్యే అల్లోల ఇంద్రకర ణ్ రెడ్డిని వరుసగా మూడు సార్లు గెలిపిస్తామని హామీ ఇచ్చా రు. నిర్మల్‌లోని గాంధీచౌక్ వార్డులో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలకు అల్పాహారాన్ని వార్డు కౌన్సిలర్ మేడారం అపర్ణ-ప్రదీప్ అందించారు.

**సోన్‌లో..**

సోన్, నవంబర్ 2 : నిర్మల్, సోన్ మండల్లాలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు భారీగా తరలివెళ్లారు. నిర్మల్ మండలాంలోని వెంగ్వాపేట్, తల్వేద, చిట్యాల్, అక్కాపూర్, రత్నాపూర్ కాండ్లీ, నీలాయి పేట్, మేడిపెల్లి, సోన్, మాదాపూర్, పాక్‌పట్ల, కడ్తాల్, సాకెర, న్యూవెల్మల్ బొప్పారం, తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

**మామడలో..**

మామడ, నవంబర్ 2 : నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి విజ యాన్ని కాంక్షిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలో గురు వారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మం డలంలోని అన్ని గ్రామాల నుంచి ట్రాక్టర్లు, లారీలు, ఆటోలు, ద్విచక్రవాహనాల్లో నాయ కులు, కార్యకర్తలు, మహిళలు తరలివెళ్లారు.

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), నవంబర్ 2 : మండలంలోని ఆయా గ్రామాల నుంచి జిల్లా కేంద్రంలో జరిగిన కేసీఆర్ బహి రంగ సభకు వేలాదిగా తరలి వచ్చా రు. మండల కేంద్రం నుంచి యువకులు బైక్ ర్యాలీగా సభకు తరలి వెళ్లారు.



మామడ : కొరిటికల్ నుంచి బహిరంగ సభకు వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

వాహనాల ద్వారా మహిళలు,గ్రామస్తులు అభిమానులు వేలాది మంది సభకు వెళ్లారు. సభకు జడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ మల్లేశ్, సర్పంచ్ రాంరెడ్డి, ఆర్‌బీ ఎస్ జిల్లా సభ్యులు కొండ్ర రమేశ్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ గోపిడి గంగారెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఫసి, గ్రామ అధ్యక్షుడు శంకర్, మైనార్టీ యూత్ అధ్యక్షుడు మజార్, ఆయిటి మహేశ్, బర్కుంట గంగారాం, బర్కుంట రాము, సాగర్, కందగిరి మహేందర్, ఎండీ జాబీర్, అమరేందర్, జుబేర్, దొర రాజు, నర్సయ్య, జుక్కన్న, చింటు, శ్రీనివాస్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**దిలావర్‌పూర్‌లో..**

దిలావర్‌పూర్, నవంబర్ 2 : ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు మండలంలోని 12 గ్రామ పంచా యతీల నుంచి గురువారం భారీగా జనం తరలి వెళ్లారు. మహిళలు, రైతన్నలు, యువకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతరం బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము ల దేవేందర్‌రెడ్డి, బన్సపల్లి సహకార సంఘం చైర్మన్ పీవీ రమణా రెడ్డి, రైతు బంధు సమితి సభ్యులు కొడే రాజే శ్వర్, నాయకులు పాల్దె అనిల్, కృష్ణ, గంగా రెడ్డి, శ్రీని వాస్, దనే రవి, సప్పల రవి, నవీన్ సప్పల నర్సయ్య, స్వామిగౌడ్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

**లక్ష్మణచాందలో..**

లక్ష్మణచాంద, నవంబర్ 2 : సీఎం కేసీఆర్ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయ



సోన్ : సభకు బయలుదేరిన సోన్ నాయకులు

కులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలుపెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. డీసీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ ఎస్ మండల ఇన్‌చార్జి కొరిపెల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

**సారంగాపూర్‌లో..**

సారంగాపూర్, అక్టోబర్ 2 : మండలంలోని ఆయా గ్రామాల్లో నుంచి సీఎం కేసీఆర్ఎస్ అశీర్వాద సభకు జనం తరలివెళ్లారు. టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు, ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ నల్లావెంకట్‌రాం రెడ్డి, ఆడెల్లి ఆలయ కమిటీ చైర్మన్ అయిటి చందు ఆధ్వ ర్యంలో భారీగా జనాన్ని తరలించారు.



దిలావర్‌పూర్ : న్యూ లోలంలో మోటారు సైకిళ్లపై సభకు వెళ్తున్న నాయకులు, అభిమానులు



లక్ష్మణచాంద : చామన్‌పెల్లి నుంచి సభకు తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

## సీఎం కేసీఆర్ సభ సైడ్‌లైట్స్

నిర్మల్ అర్బన్, నవంబర్ 2 : నిర్మల్ పట్టణంలోని ఎల్లపెల్లి క్రషర్ ప్రాంతంలో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి నేరుగా నిర్మల్‌కు విచ్చేసిన సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవా దాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

– మధ్యాహ్నం 1.22 గంటలకు మంత్రి, నిర్మల్ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సభా స్థలికి చేరుకున్నారు.

– 2.07 గంటలకు సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్‌లో వచ్చారు.

– 2.10 గంటలకు వాసవీ ఒలింపియాడ్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగారు.

– 2.12 గంటలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించారు.

– 2.16కు సీఎం సభ ఆవరణకు చేరుకున్నారు.

– 2.17 గంటలకు స్టేజిపైకి ఎక్కారు.

– 2.18 గంటలకు స్టేజికి ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేశారు.

–2.19 గంటలకు వేదికపై కూర్చోగా, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి సీఎం నుదిటిపై తిలకం దిద్దారు.

– 2.20కు మైనార్టీలుచేతికి తారేజమీన్‌ను కట్టారు.

– 2.21గంటలకు స్టేజీపై ముఖ్యమంత్రికి పలువురు వినతి పత్రాలు అందించారు.

– 2.25 గంటలకు రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రసంగం ప్రారంభమైంది.

– 2.51 గంటలకు మంత్రి ప్రసంగం ముగించారు.

– 2.52 గంటలకు సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

– 3.18 గంటలకు సీఎం కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

– 3.20 గంటలకు ప్రజా ఆశీర్వాద సభ నుంచి బాల్కొండకు బయల్దేరి వెళ్లారు.

# బీఆర్ఎస్‌కే మా మద్దతు

- గిట్లాంటి సీఎంను ఎప్పుడు చూడలేదు..
- మళ్లీ సీఎం కేసీఆరే
- ఆశీర్వాద సభకు హాజరైన సబ్బండవర్గాల మనోగతం

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 2 : నిర్మల్ నియోజకవర్గంలో గురువారం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జన ప్రభంజనాన్ని తలపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించేందుకు వేలాదిగా తరలి వచ్చిన జనంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటూ సబ్బండవర్గాల ప్రజలు మద్దతు ప్రకటించారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న గిట్లాంటి సీఎంను ఎప్పుడు చూడలేదని వారు పేర్కొన్నారు. సభకు హాజరైన కొందరితో 'నమస్తే తెలంగాణ' ముచ్చటించింది.

### గిట్లాంటి సీఎంను ఎప్పడు చూడలేదు..



నా వయస్సు 70 ఏళ్లు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ రైతుల గురించి ఆలోచి స్తున్నడు. వ్యవసాయం అంటే తెలిసినోళ్లే దానిపై ఆలోచిస్తారు. అందుకే కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు తెచ్చి ఎకరానికి 10 వేలు ఇస్తున్నడు నాకు మూడున్నరెకరాల పొలం ఉంది. ఏడాదికి రూ. 25వేల చొప్పున రైతు బంధు డబ్బులు అకౌంట్లకు వచ్చి పడ్తున్నయ్. నా బిడ్డ పెళ్లి చేసిన కల్యాణ లక్ష్మి కింద దరఖాస్తు చేసుకుంటే రూ. లక్ష ఒక వంద 16లు వచ్చినయ్. 24 గంటల కరెంట్‌తో పంటలు బాగా పండుతున్నయ్. ముఖ్యమంత్రికి మళ్లీ ఓటేస్తా.

**- లెంక బుచ్చన్న న్యూపోచంపాడ్**

### అభ్యాగులను ఆదుకున్న దేవుడు..



గతంలో అనారోగ్యం ఏర్పడితే ఆసుపత్రుల చేరి వేలాది రూపాయల ఖర్చయ్యేది. ముఖ్యమంత్రి కేసీఆర్ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. నాకు గుండె సమస్యతో ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకుంటే మూడు లక్షల వరకు ఖర్చయ్యిం ది. ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకుంటే రూ. లక్షా 50 వేలు వచ్చినయ్. అవి నాకు ఎంతో ఉపయోగపడ్డయ్. మా కాలనీలో మరో 12 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద సాయం అందింది. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ తప్పక గెలుస్తాడు.

**- ధర్మాజీ గారి శ్రీనివాస్**

### తండాల రూపురేఖలు మారాయి..



మాది మామడ మండలం గాయిదిపల్లి గిరిజన తండా మా ఊళ్లే ఉండేది అంతా గిరిజనులే అప్పట్లో కనీస సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడే వాళ్లం. గిరిజన తండాలను తెలంగాణ వచ్చిన తర్వాత గ్రామ పంచాయతీలుగా మారుస్తాన్న కేసీఆర్ మా గ్రామాన్ని పంచాయతీగా చేసిండు. ప్రభుత్వ నిధులు వచ్చినయ్. ఆ నిదులతో రోడ్లు మురుగు కాలువలు నిర్మించారు. ఎన్నో వసతులు ఏర్పడ్డాయ్. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిండు. నాకు పెన్షన్, రైతు బంధు వస్తుంది.

**- అంసీబాయి, గాయిదిపల్లి తండా(మామడ)**

### మా బిడ్డ పెళ్లికి సాయం అందింది..



మాది నిర్మల్‌లోని షేక్‌సాయిపేట మైనార్టీలకు ప్రభుత్వం షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డ పెళ్లి చేస్తే రూ. లక్షా ఒక వంద 16 ఇచ్చిండ్రు. నా బిడ్డకు పెళ్లి చేస్తే పైసలు వచ్చినయ్. నేను బీడీలు చుడితే బీడీ పెన్షన్ కింద రూ. 2016లు ప్రతి నెలా వస్తున్నయ్. మైనార్టీ బంధు గురుకుల పాఠశాలలు తేవడం వల్ల మా పేద పిల్లలు ఆ బడిలో చదువు కుంటున్నారు. అందుకే కేసీఆర్ సభకు వచ్చిన

**- అన్వరీ బేగం**

### మా ఇంట్లో అందరికి పథకాలు వచ్చినయ్.



మాది పేద కుటుంబం వ్యవసాయం చేస్తు బతుకుతం. 60 ఏళ్లు రావడంతో నాకు వృద్ధాప్య పింఛను వస్తుంది. పెద్దకొడుకోలె ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న రూ. 2016 తో ఎవరి సహాయం లేకుండా ప్రతినెల నేనే ఖర్చు చేసుకుంటున్న మా ఇంట్లో మా మనవరాలి పెళ్లి చేస్తే కల్యాణలక్ష్మి వచ్చింది. కేసీఆర్ కిట్టు వచ్చింది. మా ఇంట్లో అందరికి పథకాలు రావడంతో సంతోషం ఉంది.

**- గుర్రం లింగవ్వ, కడ్తాల్**